రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

కలెక్టరేట్/ తెలంగాణచౌక్/హుజూరాబాద్ టౌన్/జమ్మికుంట/వీణవంక/సైదాపూర్/ మానకొండూర్/ చిగురుమామిడి/గంగాధర/ కరీంనగర్ రూరల్/చొప్పదండి, డిసెంబర్ 6 : భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని, శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. నగరంలోని కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ ఊడుగుల రాజయ్య నివాళులర్పించి.. దేశానికి అంబేద్కర్ అందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని స్మరించారు. అంబేద్కర్ స్ఫూర్తిని ప్రపంచానికి చాటే క్రమంలోనే తెలంగాణ తొలి ప్రభుత్వ అధినేత కేసీఆర్ హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అత్యంత పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేసి, స్మరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమరసతా వేదిక జిల్లా ప్రతినిధి జె.స్వామి, విశ్రాంత వ్యవసాయాధికారి జనార్దన్‌రావు, విశ్రాంత అదనపు కలెక్టర్ కొమురయ్య, వెంకటేశ్ మహారాజ్, అందె మహేశ్, గాజర్ల లక్ష్మయ్య, తైదల మనోహర్ రావు, జంగ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని బస్టాండ్ ఆవరణలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రోషాఖాన్ పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈడీ కార్యదర్శి యుగేంధర్, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, డీఎం విజయమాధురి, ఏటీఎం సురేశ్, స్టేషన్ మేనేజర్ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో నగర కమిటీ నాయకులు కోర్టుచౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళిలర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శంకర్, నాయకులు దామెర సత్యం, నాయకుడు ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

హుజూరాబాద్ పట్టణంలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్ జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ ఖాళిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ నిర్వహించగా, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గూడూరు రాజేశ్వరీస్వామిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, బార్ అసోసియేషన్ హాల్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, ఏపీపీ రాం ఉపేందర్, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్‌లో మహాపరినిర్వాణ్ దివస్‌లో భాగంగా తపాలా ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూ మహేందర్, ఇన్‌చార్జి పోస్ట్ మాస్టర్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి నాయక్, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.



గంగాధర : బూరుగుపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అంబేద్కర్, దాని అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల జేఏసీ, మానవ హక్కుల వేదిక, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని గంగారం, ఎలుబాక, మామిడాలపల్లి, కొండపాక, వల్భాపూర్, కనపర్తి, బేతిగల్ గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ఆయా చోట్ల ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. దళితసంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్ మండలకేంద్రంతో పాటు ఘనపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్‌కు వివిధ పార్టీల, సంఘాల నాయకులు నివాళులర్పించారు.

మానకొండూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, నాయకులు ఉండింటి శ్యాంసన్, గసిగంటి సంపత్, రొడ్డ అంజయ్య, మోదుంపల్లి బాబు, మోదుంపల్లి నర్సయ్య, ఇస్కుల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు నాయకులు, అధికారులు నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మద్దసాని రమేశ్, ఎంపీడీవో భాశం మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, మామిడి అంజయ్య, ఎండీ సర్వర్, పాషా, పెనుకుల తిరుపతి, బెజ్జంకి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు చిట్టిమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్, పూల లచ్చిరెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గంగాధర మండలంలోని బూరుగుపల్లి, మధురానగర్‌లో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని, రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బూరుగుపల్లిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్ రావు, నాయకులు దూలం శంకర్ గౌడ్, గడ్డం స్వామి, గడ్డం నర్సయ్య, గడ్డం రమేశ్, కొలిపాక శ్రీనివాస్, మధురానగర్‌లో లింగాల దుర్గయ్య, రోమాల రమేశ్, దోమకొండ మల్లయ్య, ద్యావ శ్రీనివాస్, చిలుముల రాజయ్య, కొలిపాక స్వామి, తాళ్ల శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మండలం చామనపల్లిలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చామనపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, మాజీ సర్పంచులు బోగొండ లక్ష్మీఐలయ్య, గంట శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు భూసారపు భూమయ్య, అశోక్, నాయకులు కృపాకర్, టీ శ్రీనివాస్, గర్వంధ శ్రీనివాస్, వెంకటేశం, బాబు, రామస్వామి, ఎల్లయ్య, కొత్తూరి అంజయ్య, గజ్జెల అంజయ్య, బాబు, ఉపేందర్, కె. శేఖర్, గంగరాజు, ఆంజనేయులు, నాగరాజు, శంకరయ్య, నరేశ్, సంపత్, మధు, శ్రీధర్, కొండయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. చెర్లభూత్కూర్‌లో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దుబ్బసి హన్మంతరావు, సభ్యులు వెంకటేశం, శంకర్, వెంకట్‌రెడ్డి, పంది తిరుపతి, రమేశ్, తిరుపతి రెడ్డి. గ్రామ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండలాధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగారాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, తహసీల్దార్ నవీన్ కుమార్, సీఐ ప్రకాశ్ గౌడ్, ఎంపీడీవో వేణుగోపాల్, నాయకులు, అంబేద్కర్ సంఘం యువకులు పాల్గొన్నారు.



మానకొండూర్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, పక్కన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి



చొప్పదండి: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు

వెలమ సామాజిక వర్గాన్ని కించపరిస్తే సహించేది లేదు

తెలంగాణచౌక్, డిసెంబర్ 6: 70 సంవత్సరాలుగా కుల మతాలకు అతీతంగా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న వెలమ సంఘాన్ని కులం పేరుతో కించరిస్తే సహించేది లేదని పద్మనాయక వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి చీటి ప్రకాశ్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మనాయక బాలికల వసతి గృహం ద్వారా ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థులకు వసతి కల్పిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని గుర్తు చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ వెలమ సామాజిక వర్గంపై చేసిన దూషణలను ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై వివరణ ఇవ్వడం కోసం శనివారం నగరంలోని ప్రెస్‌భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి వెలమ కులస్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడిస్తాం

చొప్పదండి పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

చొప్పదండి, డిసెంబర్ 6: గురుకుల పాఠశాలలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయాలని భావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరి నిరసిస్తూ త్వరలోనే కలెక్టరేట్ ముట్టడిస్తామని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల, రుక్మాపూర్ మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. భోజన వసతులు, విద్యాబోధనపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ, గురుకుల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తున్నదని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వారం రోజుల్లో జిల్లా కమిటీతో మాట్లాడి కలెక్టరేట్ ముట్టడికి పిలిపిస్తామని, అధికారులకు సమస్యలన్నీ విన్నవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువజన విభాగం మండలాధ్యక్షుడు మారం యువరాజ్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేశ్, రావణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోరండ్ల నితీశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో శతచండీ మహాయాగం ప్రారంభం

పూజా కార్యక్రమంలో పాల్గొన్న నరేందర్ రెడ్డి దంపతులు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 6 : అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో శ్రీ శతచండీ మహాయాగం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లోక కల్యాణం, సర్వజన శ్రేయస్సు కోసం బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రపెల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి హాజరైన రిత్విక్కుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా, శనివారం సాయంత్రం శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

'సెయింట్ జోసెఫ్'లో వైజ్ఞానిక ప్రదర్శన

జమ్మికుంట, డిసెంబర్6: పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పలు అంశాలకు సంబంధించి తయారు చేసిన ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ సునీల్ మాట్లాడుతూ.. వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, పేరెంట్స్, విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి మానేటి లఘుచిత్ర పోటీలకు ఎంట్రీల ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 6 : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, కరీంనగర్ ఫిలిమ్ సొసైటీ, తెలంగాణ లఘు చిత్ర నిర్మాతల మండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మానేటి లఘు చిత్ర పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఫిలింభవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఫిలం సొసైటీ, లఘు చిత్ర నిర్మాతల మండలి బాధ్యులు మాట్లాడుతూ.. తెలంగాణలోని లఘు చిత్ర కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రస్థాయి మానేటి లఘు చిత్ర పోటీలు నిర్వహిస్తున్నామని, దీనికి సంబంధించి ఎంట్రీలు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జనవరి-2024 నుంచి నవంబర్- 2024 మధ్య విడుదలైన 10 నుంచి 20 నిమిషాల్లోపు నిడివిగల లఘు చిత్రాల ఎంట్రీలను, రూ. 800 ఎంట్రీ ఫీజుతో కరీంనగర్ ఫిలిం సొసైటీ, ఫిలిం భవన్, కలెక్టరేట్ రోడ్, కరీంనగర్ చిరునామాకు ఈ నెల 15 లోగా పంపాలని సూచించారు. కార్యక్రమంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ, తెలంగాణ లఘు చిత్ర నిర్మాతల మండలి బాధ్యులు సయ్యద్ ముజఫర్, మాడిశెట్టి గోపాల్, అశోక్ రావు, చిరంజీవా రెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, డిసెంబర్ 6: నగరంలో లైన్ల మరమ్మతులు, మెయింటనెన్స్, విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున శనివారం పలు ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-1, 2ఏడీఈలు పీ శ్రీనివాస్ గౌడ్, లావణ్య వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఉదయం 9.30నుంచి 11.30గంటల వరకు కశ్మీర్ గడ్డ, ముకరంపుర, టూ టౌన్ ఏరియా, ఫైర్ స్టేషన్, శ్రీనగర్ కాలనీ రోడ్ నంబర్-1, పద్మశాలీ స్ట్రీట్, షా షాహెబ్ మహల్, పాత బజార్, తెలంగాణచౌక్ ఏరియా, లక్ష్మీ నగర్‌లో కొంత ప్రాంతం, కమాన్ నుంచి హౌసింగ్ బోర్డు రోడ్డు, వెంకట్ సాయి రోడ్డు, షేకాన్ బిల్డింగ్ ఏరియా, శివాలయం టెంపుల్, మంగలి వాడ, అశోక్ నగర్, కాపువాడ, గాంధీ స్కూల్ ఏరియా, బొమ్మకల్ రోడ్డు, అహ్మద్ పుర, బొమ్మవెంకన్న బిల్డింగ్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మిల్లులను పరిశీలించిన అధికారులు

తిమ్మాపూర్, డిసెంబర్ 6: రైస్ మిల్లుల్లో పొల్యూషన్ తగ్గించుకోవాలని పొల్యూషన్ బోర్డ్ అధికారులు మిల్లర్లకు సూచించారు. మండలంలోని అలుగునూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను పొల్యూషన్ బోర్డు అధికారులు శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. గ్రామానికి చెందిన జాప విజయభాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి అనే వ్యక్తులు గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ, విజయలక్ష్మి, ఓంకార్ మిల్లులతో కలిగే కాలుష్యంపై పొల్యూషన్ బోర్డ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అధికారులు మిల్లులను తనిఖీ చేసి, వాటి నుంచి వచ్చే వ్యర్థాలతో గాలి, నీటి కాలుష్యం జరుగుతున్నదని ప్రాథమికంగా గుర్తించారు. మిల్లులను పరిశీలించి, అక్కడి పరిస్థితులపై సమాచారం సేకరించారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు పేర్కొన్నారు. పొల్యూషన్ బోర్డ్ ఈఈ భిక్షపతి, ఏఈ వీరేశంతో పాటు ఫిర్యాదుదారులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT HUZURABAD

O.S.NO. 361 OF 2024

Between:
1. Velmareddy Raji Reddy
2. Velmareddy Sanjiva Reddy
3. Thippireddy Aruna
4. Velmareddy Kondal Reddy

...Plaintiffs

AND

The Tahsildar, Shankarapatnam Mandal, Karimnagar District.
2. To whomsoever it may concerned.

....Defendants

To,
1. The Tahsildar, Shankarapatnam Mandal Karimnagar District.
2. To whomsoever it may concerned.

Take notice that above named plaintiffs filed a suit for declare the plaintiffs are the legal heirs of Late Velmareddy Janga Reddy and that the above case is posted to 30th day of 12th 2024 has been fixed for hearing thereof and that, if you intend to oppose the same, you must appear on the said 30-12-2024 at 10.30 am in this Court in person or by a duly authorized pleader, and that, in default of your appearance, the said application may be heard and determined in your absence.

Any relation or friend of the said of Velmareddy Janga Reddy shall appear and be heard upon the said suit and shall inspect and obtain a copy of plaint, and it shall not be necessary to present any application for this purpose

"By order of the Court"

Sd/- **BANALA AKHIL**
Advocate, Huzurabad

బీఆర్ఎస్ నేతల గృహ నిర్బంధం

వీణవంకలో పోలీసుల అదుపులో నాయకులు

జమ్మికుంట: హౌజ్ అరెస్టులో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

రసమయిని అడ్డుకున్న పోలీసులు

తిమ్మాపూర్, డిసెంబర్ 6: మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను హైదరాబాద్‌లో స్థానిక పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆయన హైదరాబాద్‌లోని నివాసం నుంచి బయటకు వెళ్తుండగా, పేట్ బషీర్ ఠాణా పోలీసులు అడ్డుకొని గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాల్లో కూడా పాల్గొనకుండా నిర్బంధ పాలన చేస్తున్నదని దుయ్యబట్టారు.

జమ్మికుంట, డిసెంబర్6: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకుల అరెస్టులను ఖండిస్తూ.. ఆ పార్టీ నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావును పట్టణ పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన అంతా అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తున్నదని, ఈ రాక్షస పాలన అంతం ఎంతో దూరంలో లేదని దుయ్యబట్టారు. కనీసం అంబేద్కర్ వర్ధంతికి హాజరు కాకుండా అడ్డుకోవడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గృహ నిర్బంధంలో ఉన్న చైర్మన్‌కు అండగా భారీ సంఖ్యలో నాయకులు తరలివచ్చారు. ఇక్కడ పలువురు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులున్నారు.

ముందస్తు అరెస్టు

వీణవంక, డిసెంబర్ 6: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కలిసేందుకు, మాజీమంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ మీటింగ్‌కు హైదరాబాద్ వెళ్లకుండా మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య, కొండపాక మాజీ ఎంపీటీసీ నల్ల మమత-తిరుపతిరెడ్డిని వీణవంక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక- తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదన్నారు. ఎన్నిసార్లు అరెస్ట్ చేసినా ఆరు గ్యారెంటీల అమలు, ప్రజాసమస్యలను పరిష్కరించే దాకా తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఎస్ఐ తోట తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

బతుకమ్మ ఘాట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్ రూరల్, డిసెంబర్ 6: ప్రతి గ్రామంలో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా జగ్గయ్యపల్లి గ్రామంలోని వార్డుల్లో పర్యటించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కార మార్గాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. గ్రామంలో చెరువు మొత్తం కబ్జా కావడంతో శ్మశానవాటికకు దారి సరిగా లేకపోవడంతో ఎవరైనా మృతి చెందితే అంతిమ సంస్కారాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కబ్జాలు తొలగించి భూమిని తిరిగి చెరువులో కలిసేలా చూడాలని ఎమ్మెల్యే ఫోన్‌లో సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, సామూహిక మంచి నీటి బావిని సైతం ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన వెంట మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

ఔట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గన్నేరువరం, డిసెంబర్ 6: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ ఉద్యోగాలకు (ఔట్ సోర్సింగ్) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్వీపర్(డ్రై)1, స్వీపర్(వేట్)1 పోస్టుకు ఏడో తరగతి, వాచ్ ఉమెన్(డే)1, వాచ్ ఉమెన్ (నైట్) 1 పోస్టుకు ఏడో తరగతి, హెడ్ కుక్-1 పోస్టుకు పదో తరగతి, అసిస్టెంట్ కుక్ 1 పోస్టుకు ఏడో తరగతి, అటెండర్ పోస్టు1కు పదో తరగతి అర్హతగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఆయా పోస్టులకు ఈ నెల 13లోగా బయోడేటాతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఎస్జీఎఫ్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు పారమిత విద్యార్థిని

కొత్తపల్లి, డిసెంబర్ 6 : ఢిల్లీలో ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి అండర్-17 బాక్సింగ్ పోటీలకు పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పి. రచన ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బాలాజీ పేర్కొన్నారు. అలాగే, పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పి. సిమ్రితరెడ్డి పోటీల్లో రజత పతకం సాధించి సత్తాచాటిందన్నారు. వీరిని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఘనంగా హోంగార్డ్స్ రైజింగ్ డే

రాంనగర్, డిసెంబర్ 6: కరీంనగర్ కమిషనరేట్‌లో శుక్రవారం హోంగార్డ్స్ రైజింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని అన్ని విభాగాల్లో హోంగార్డులు సేవలందిస్తున్నారని తెలిపారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు పేరు తీసుకురావాలని సూచించారు. కమిషనరేట్ వ్యాప్తంగా కేటాయించిన విధుల్లో ప్రతిభ చూపిన 15 మంది హోంగార్డులను గుర్తించి, వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రొహిబిషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫారేబి, అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు మోడెం సురేశ్ (హోం గార్డ్స్), శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), అధికారులు, హోంగార్డులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పో